ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 02 ఏప్రిల్, 2024 | పేజీలు : 07

## శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్:** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజే శ్వర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కుటుంబ సభ్యులతో కలిసి సోమ వారం దర్శించుకున్నారు. మంత్రి కొండా సురేఖకు ఆలయ అర్చక బృందం, అధికా రులు ఘనంగా స్వాగతం పలికారు. అంతకుముందు వేములవాడ శాసనసభ్యు లు రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు,

తరువాయి 2లో

# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లాలో మొదటి విడతగా 22 కేంద్రాలు ప్రారంభం




**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఏటూరు నాగారం ఆకుల వారి గణపురం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్.మహేందర్ జి తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏటూరు నాగారం మండలంలోని రైతు వేదికలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు పై శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ములుగు జిల్లా వ్యాప్తంగా రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించడం కోసం 144 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో సోమవారం నుంచి ములుగు 3, వెంకటాపూర్ 3, గోవిందరావుపేట 3, తాడ్వాయి 3, ఏటూరు నాగారం 3, మంగపేట 2, వెంకటాపురం 2 , కన్నాయిగూడెం 1, వాజేడు 1, మండలాలలో రైతులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఏప్రిల్ రెండవ వారం లో 73, మూడవ వారం లో 49 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులు కష్టపడి శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరపై రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసి డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని అన్నారు. గ్రేడ్ ఏ రకం వరి ధాన్యానికి ప్రభుత్వం 2,203 రూపాయలు, సాధారణ రకం వరి ధాన్యానికి 2,183 రూపాయల మద్దతు ధర తో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రంలో పండించిన ధాన్యం మన జిల్లాలోకి రాకుండా వాజేడు మండలం పేరూరు గ్రామం లో అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశామని మూడు షిఫ్ట్ లలో అధికారులు తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. రైతులు కాలానుగుణంగా పంట మార్పిడి పై దృష్టి పెట్టాలని వేసవికాలంలో తక్కువ నీరుతో పండించే పంటలపై అవగాహన పెంచుకొని సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డి ఏ వో విజయ్ చంద్ర , డి సి ఓ సర్దార్ సింగ్, గిరిజన సహకార సంస్థ మేనేజర్ దేవా, స్థానిక ఎమ్మార్వో జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిపై అవగాహన అవసరం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఎన్నికల నియమావళి పై అవగాహన అవసరం అని ఏ ఆర్ ఓ/బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. లోక్ సభ సాధారణ ఎన్నికలు2024 లో భాగం గా 15 వరంగల్ (ఎస్.సి)పార్లమెంట్ నియోజక వర్గం పరిధి లోని 106 వరంగల్ (తూర్పు) కు చెందిన పిఓ/ఏపిఓ లకు సోమవారం ఎల్ బి కళాశాల లో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని ఏ ఆర్ ఓ క్షేత్ర స్థాయి లో సందర్శించి కొనసాగుతున్న శిక్షణ తీరు ను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచించిన మార్గ నిర్దేశనం మేరకు శిక్షణ అందజేయడం జరుగుతుందని, శిక్షణార్థులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మాస్టర్ ట్రైనర్ లను అడిగి సందేహాలు నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల ప్రొసీజర్ పై ప్రత్యేక దృష్టి సారించాలని,పి ఓ డైరీ లో ఉన్న అంశాల పై అవగాహన ఏర్పరుచు కావాలని, ఈవిఎంకు సంధానపరిచే బ్యాలెట్ యూనిట్ వివి ప్యాట్ల సందానం పై పరిజ్ఞానం ఉండాలని, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు చేయవలసిన పనులు, పోలింగ్ పూర్తైన తర్వాత నింపవలసిన పత్రాలు. పోలింగ్ సమయంలో నిర్వహించాల్సిన విధులపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భం గా ఏఆర్ఓ సూచించారు. ఈ కార్యక్రమం లో కూడా సిపిఓ అజిత్ రెడ్డి, జేడి బాలకృష్ణ, తహశీల్దార్ లు ఇక్బాల్ నాగేశ్వర్ రావు తో పాటు మాస్టర్ ట్రైనీ లు సందీప్ కుమార్ కృష్ణ, కనకయ్య, వాసు నాగరాజు, శ్రావణ్ కుమార్, ఐటి మేనేజర్ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.



## బమ్మెర పోతన పనులను పరిశీలించిన కలెక్టర్




**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని బమ్మెర పోతన పనులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బమ్మెర పోతన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే మిగిలిన పనుల నిమిత్తం బడ్జెట్‌కు సంబంధించి అవసరమైన మేరకు నిధుల మంజూరుకు ప్రతిపాధనలను పంపాలని సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి కలెక్టర్ తహశిల్దార్ కార్యాలయంలోని ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని సందర్శించి కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే లోక్‌సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పీవోలు, ఏపీవోలకు ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. దీనిలో భాగంగా వారికి పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలకు సంబంధించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ ఆర్డీవో వెంకన్న, తహశిల్దార్ వెంకటేశం, డీఈఈ జీవన్, ఈఈ హుస్సేన్, పాల్గొన్నారు.

# అన్నదాతల సమస్యలను పరిష్కరించండి

**ప్రజాపక్షం/కొహెడః** సిద్దిపేట జిల్లా కొహెడ మండలంలోని బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం అన్నదాతల సమస్యలను ఆదుకోవాలని బీజేపీ కొహెడ మండలశాఖ నేతృత్వంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజులో రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 15వేలు,ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, భూమిలేని వ్యవసాయ కూలీలకు 12వేలు, పంట కొనుగోలులో క్వింటాలుకు 500 బోనస్ వంటి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లోని తహసిల్దార్‌కు రైతుల సమస్యల పై వినతిపత్రాలు సమర్పించాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ ఆదేశాల మేరకు ఇవ్వడం జరిగిందన్నారు.మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ రైతు సమస్యలపై దీక్ష చేపట్టుతారన్నారు.అనంతరం రైతుల సమస్యల గురించి మాట్లాడుతూ రైతులకు న్యాయం జరగాలని కొహెడ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అందుబాటులో లేకపోవడంతో ఆర్ఐ సురేందర్, హరీష్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పిల్లి నర్సయ్య, జాలిగం రమేష్, మ్యాకాల రజినీకాంత్, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్, రాంచంద్రరెడ్డి, దామోదర్, సత్యనారయణ, చేపూరి తిరుపతి, జైపాల్‌రెడ్డి, వేంకటేశ్వర్లు, అజయ్, సంజీవరెడ్డి, రాజు, రాములు, శ్రీకాంత్, శ్రీకాంత్ రెడ్డి, సుమన్ పాల్గొన్నారు.



## శ్రీ విద్యాధరి క్షేత్రంలో...





**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో సోమవారం మూలా నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. తెల్లవారు జామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు మూల మహోత్సవానికి అంకురార్పణ చేయగా, అనంతరం అమ్మవారికి విశేష అభిషేకము, చండీ హోమము, ప్రత్యేక పూజలు, అలంకరణ, లక్ష పుష్పార్చన తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం పురస్కరించుకొని భక్తులు ఆలయానికి విశేష సంఖ్యలో తరలిరాగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## పార్టీని విమర్శించే అర్హత నీకు లేదు



**ప్రజాపక్షం/చిలిపిచేడ్ :** బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వచ్చి పదవులు అనుభవించి, ఇప్పుడు బిఆర్‌తఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోగానే పార్టీని విమర్శించడం సమంజసం కాదు మండల బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ పట్లోల్ల అశోక్ రెడ్డి అన్నారు. ఓడలో ఉన్నంత సేపు ఓడ మల్లన్న తర్వాత బోడ మల్లన్న అన్నట్లుగా ఉంది మండల వైస్ ఎంపిపి విశ్వంబర్ స్వామి గారి తీరు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచన చేరి భజన చేసి పదవులు అనుభవించే మీరు ఎక్కడ. ఓడినా గెలిచినా పార్టీ అమ్మలాంటిదని భావించి పార్టీలోనే ఉండే మేమేక్కేడా, నేటికీ మీరు అనుభవిస్తున్న వైస్ ఎంపిపి పదవి కూడా మాపార్టీ పెట్టిన బిక్షే అని మర్చిపోవద్దు అని అశోక్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. రోజుకో పార్టీ మార్చే మీకు మా పార్టీ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.

## నరేంద్ర మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** దేశాభివృద్ధి నరేంద్రమోడీతోనే సాధ్యమయ్యిందని, మరోసారి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని గెలిపించిన మోడీ ప్రభుత్వాన్ని తీసుకురావాలని బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. వరంగల్ పార్లమెంట్ విజయానికి సిద్దమయ్యేందుకు ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బూత్ అధ్యక్షులు, బూత్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్‌లు పాల్గొని మాట్లాడుతూ రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని, పదికి పైగా సీట్లు గెలుచుకొని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చి బిజెపి జెండా ఎగురవేస్తామని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ అభివృద్ధి చూపించాల్సి వస్తే కాంగ్రెస్ పాలకులు చెబుతున్నట్లు గుజరాత్, ఉత్తరప్రదేశ్ కాదు వరంగల్ రైల్వే స్టేషన్, కాజీపేట ముఖ్య నగరాలకు ఫోర్ వే లైన్ రోడ్డు, వేయి స్తంభాల గుడి పునర్నిర్మాణం, 2014 నాటికి తెలంగాణలో 2511 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉంటే మోడీ వచ్చిన తర్వాత 9 ఏళ్ల కాలంలో 2500 కిలోమీటర్ల జాతీయ రహదారులను అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. 2269 కిలోమీటర్ల జాతీయ రహదారులు వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, పార్లమెంట్ ప్రబారి మురళీధర్‌గౌడ్, మాజీ ఎంఎల్‌ఏ ధర్మారావు, వన్నాల శ్రీరాములు, ఎస్‌సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వంగాల సమ్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకమ హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు

## మెదక్ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరవేద్దాం



**ప్రజాపక్షం/గజ్వేల్:** ఎంపీ ఎన్నికల్లో మెదక్ గడ్డమీద గులాబీ జండా ఎగురవేసి మరోసారి ఉమ్మడి మెదక్ జిల్లా గులాబీ కంచుకోట అని నిరూపిద్దామని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ కోరారు. రాజీ లేని పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు గత పదేళ్లలో తెలంగాణ ఖ్యాతిని దేశంలోనే నెంబర్ 1 గా నిలిపే దిశలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నడిపిన గొప్ప నాయకుడు కెసిఆర్ అని ఆన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం సహకరించకున్నా, కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించి ఒక బలమైన ఆర్థిక, సామాజిక పునాది వేసినట్లు తెలిపారు.కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా బిఆర్ఎస్ అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతుల్ని కల్పించి ఒకనాడు మెతుకుసీమగా ఉన్న ఈ జిల్లా కెసిఆర్ ముందు చూపుతో మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్లతో మంచి పంటలు పండించే ప్రాంతంగా ఎదిగిందని స్పష్టం చేశారు. ఈ జిల్లాలో ఎవరు ఎన్ని కుట్రలు చేసినా మంచి మెజారిటీతో వెంకట్రాంరెడ్డి ఎంపీగా గెలిపించుకొని తీరుతామని తెలిపారు. కాగా పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఈడ రెండవ తేదీ మంగళవారం గజ్వేల్ శోభ గార్డెన్స్ లో నియోజకవర్గస్థాయి కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేయగా, మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, అభ్యర్థి వెంకటరాం రెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు వివరించారు.

## మాజీ ఉపసర్పంచ్‌పై దాడి చేసిన దుండగులను అరెస్టు చేయాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంగా ఈనెల 27వ తేదీన దళితుడైన తాజా మాజీ ఉపసర్పంచ్ కొమ్మాట బాబు కులం పేరుతో దూషించి తనపై దాడి చేసి భూ కబ్జాకు పాల్పడిన నిందితులను అరెస్టు చేయాలని సోమవారం రోజు దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీకి కలెక్టర్ కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా తాతల ఆస్తి అయిన పట్టా భూమి సర్వే నంబర్ 684 686 682 లో గల భూమి నీ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులైన రెయిన్బో వెంచర్ నడిపి బ్రోకర్లు అయిన మొయినుద్దీన్ ఎగ్బాల్ అబ్దుల్ నసిరుద్దీన్ లు కలసి కొమ్మాట బాబుకు సంబంధించిన భూమిని కబ్జా చేస్తున్న క్రమంలో ఆపడానికి వెళ్లిన బాబుపై ఆ నలుగురు వ్యక్తులు ముక్కుముడిగా దాడి చేయడం కులం పేరుతో తిట్టడం జరిగింది. అయినా నిందితులను అరెస్టు చేయకపోవడంతో అట్టి వ్యక్తులను అరెస్టు చేయాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో సంబంధిత జిల్లా ఎస్పీకి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. అరెస్టు చేయని యెడల దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అష్టగల్ల బాలరాజ్, కల్లూరి సంజీ, గరుగుల శ్రీనివాస్, దుర్గా పతి ప్రసాద్, సిద్ధ రాములు, శ్రీనివాస్, బాలరాజ్, శివ, అయ్యా దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఐకెపి ఎపిఎం సాయిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని శానేపల్లి , గాజులగూడం, నామాపూర్, నార్సింగి, అర్కెల గ్రామాలలో జిల్లా డిఆర్డిఏ అదనపు ప్రాజెక్ట్ అధికారి సరస్వతి, జిల్లా డిపిఎం మోహన్, తహిసిల్దార్ లక్ష్మణ్ బాబు చేతుల మీదుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ సంఘాల అధ్యక్షురాలు ఐకెపి సీసీ లు వివోఏలు రైతులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ ఉద్యోగ విరమణ మహోత్సవం

**ప్రజాపక్షం/గోవిందరావుపేటః** పస్రా పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న గాజుల సత్యనారాయణ ఆదివారం పదవి విరమణ పొందారు.



దాదాపు 34 సంవత్సరాల పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో వివిధ హోదాలలో పనిచేసి ఏఎస్ఐగా పదవి విరమణ పొందుతున్న సందర్భంలో పస్రా సిఐ శంకర్, ఎస్ఐ కమలాకర్ ఘనంగా వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు పోలీస్ సిబ్బంది అందరూ హాజరై ఏఎస్ఐ తమకున్న అనుబంధం గురించి స్టేజి మీద పంచుకున్నారు. ఈ సందర్భంలో అమెరికాలో ఉన్న ఏఎస్ఐ కుమారుడు ఆన్‌లైన్‌లోకి అందుబాటులోకి రాగా కార్యక్రమం అంతయూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించడం జరిగింది. ఏఎస్ఐ మాట్లాడుతూ భావోద్వేగానికి గురవుతూ డిపార్ట్‌మెంట్‌లో తనకు జరిగిన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటు భావోద్వేగానికి గురికావడం జరిగింది. చివర్లో ఏఎస్ఐని ప్రభుత్వ వాహనంలో లాంఛనంగా సాగనంపడం జరిగింది.

## ముమ్మరంగా పోలీసుల వాహన తనిఖీలు

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వెంకటాపూర్ ఎస్ఐ చల్లా రాజు ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం మండలంలోని రహదారుల వెంట ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు.



ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సి బుక్, సిబుక్, తదితర వాహన పత్రాలను పరిశీలించడంతో పాటు వాహనదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించి స్వంత పూచీకత్తుపై విడిచిపెట్టారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలను పాటించాలని సూచించారు. ఎన్నికల నియమాలను ఉల్లంఘించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకోక తప్పదని ఎస్ఐ హెచ్చరించారు.

## రవాణాశాఖ అధికారిని కలిసిన మహేష్ నాయక్

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా రవాణాశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన



పుల్ రెహమాన్‌ను రవాణాశాఖ కార్యాలయంలో జిల్లా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కమిటీ సభ్యుడు, పత్తిపల్లి ఎంపిటిసి మహేష్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సేవా సమితి జిల్లా యూత్ అధ్యక్షుడు, యూత్ అధ్యక్షుడు జరుపుల పవన్‌నాయక్, సురేష్‌లు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల కన్వీనర్‌గా నూనె అనిల్



**ప్రజాపక్షం/రాయపర్తి:** భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ మండల ఎన్నికల కన్వీనర్ గా మండల కేంద్రానికి చెందిన నూనె అనిల్ సోమవారం నియామకమయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఎన్నికల బాధ్యత ను నా కిచ్చినందుకు మండలం లో పార్టీని మరింత బలపడే విధంగా కష్ట పడుతనాని అన్నారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వన మండలం లోని ప్రజలు ముందు ఉండే విధంగా కృషి చేస్తానని మా నాయకుడు మోదీ పాలనను ఇంటింటి కి చేరుస్తూ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపుకు కృషి చేస్తానని అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి, జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి,నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, కో కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా అధికార ప్రతి నిధి గద్దం నరేందర్, జిల్లా నాయకులు కృష్ణ రెడ్డి, భీష్మ రెడ్డి, రావుల అనిల్, మండల అధ్యక్షులు వర్ల కొండ రవి, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు జవాబుదారీగా పని చేయాలి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల నుంచి వచ్చిన 13 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకుని, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రజల సమస్యలపై అలసత్వం వద్దని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎస్పి ఆదేశించారు. పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, విధులు నిర్వహించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

# ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** ఉచిత పదవ తరగతి వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు రవీందర్‌రావు కోరారు. మహబాదు జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో సోమవారం ఆయన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల్లో 9వ తరగతి పూర్తి చేసి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నెల రోజుల పాటు కార్పోరేట్ విద్యకు దీటుగా ఉచిత భోజన వసతితో పాటు బోధనతో పదవ తరగతిలో అత్యున్నత శిక్షణను ఇవ్వడం జరుగుతుందని, ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనికి ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఈనెల 6న తొర్రూరు డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్, వందేమాతరం ఫౌండేషన్‌లో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మీ ఉన్నత విద్యకు ఇది ఒక చక్కని అవకాశం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మాత్రమే అర్హులని ఆయన తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/నల్లబెల్లి:** రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని మధర్‌తెరిసా మండల సమాఖ్య అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి అన్నారు . సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నారక్కపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఓరుగల్లు ,పాఖాల గ్రామైఖ్య సంఘాలు నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకెపి ఎపిఎం సునితతో కలిసి మండల సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ప్రారంభించారు . ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వరి ధాన్యంనుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఎ 2203 రూపాయలు గ్రేడ్ బి సాధారణ రకం 2183 రూపాయలకు ధర నిర్ణయించిందని తెలిపారు . రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని కోరారు . ప్రభుత్వం రైతులు దళరుల భారిన పడకుండా ముందస్తు జాగ్రత్తతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి రహీం ,గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు సంధ్య ,లక్ష్మి ,ఐకెపి సిసి పద్మ ,వి.ఓ సంపత్ ,రమేష్ ,రైతులు రాంబాబు పాల్గొన్నారు .

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/నెక్కొండ:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల పండించిన పంటలను మధ్య దళారీలకు అమ్ముకొని మోసపోకుండా ఉండడం కోసం కొనుగోలు కేంద్రాల ద్వారా గ్రామాల్లో రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తుందని అందులో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో సోమవారం మహిళా సంఘాలచే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఏపిఎం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలు గ్రేడ్ ఏ ధాన్యం రకానికి రూ.2203, సాధారణ రకం రూ.2183 చొప్పున చెల్లించుటకు ప్రభుత్వం నిర్ణయించిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మధ్య దళారీలను నమ్ముకొని మోసపోకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాను ప్రసాద్, సిసి శారద, వివో ఓబి భూలక్ష్మి, విమల, మమత, బిఓఎస్ పోశాల ఏకాంబరం, మధుకర్, హమాలీలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ మెడికల్ అధికారి మృతి



**ప్రజాపక్షం/నెక్కొండ:** మండలంలోని రెడ్లవాడ గ్రామానికి చెందిన డాక్టర్ ఎట్టం పిచ్చయ్య సోమవారం ఉదయం స్వగ్రామం మండలంలోని రెడ్లవాడలో మృతి చెందినట్లు గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే మండలంలోని పలువురు నేతలు పిచ్చయ్య పార్థీవ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా పలు పార్టీల నేతలు మాట్లాడుతూ మండల ప్రజలకు సుపరిచితుడైన డాక్టర్ పిచ్చయ్య ప్రజలకు ఎనలేని సేవలు చేశారని ఆయన మృతి ఆయన కుటుంబానికి మండల ప్రజలకు తీరని లోటని టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మారం రాములు అన్నారు. డాక్టర్ పిచ్చయ్యకు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణాధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శివకుమార్, తాటిపెల్లి శికుమార్, మున్నూరు కాపు సంఘం మండలాధ్యక్షుడు మాదాసు రవి, తదితరులు డాక్టర్ పిచ్చయ్యకు నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో డాక్టర్ పిచ్చయ్య ఫ్లెక్సీలను ప్రధాన కూడళ్లలో వేసి వారికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఈదునూరి రమేష సాంబయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# రవీందర్‌రావును సన్మానించిన పట్టణ కాంగ్రెస్‌కమిటి



**ప్రజాపక్షం/నర్సంపేట:** వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావును పట్టణ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగా పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపాటిలి ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యలు మాట్లాడుతూ తక్కళ్లపల్లి రవీందర్‌రావు గత25 సంవత్సరాల క్రితం దొంతి మాధవరెడ్డి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరి రెండు పర్యాయాలు పీఏసీఎస్ చైర్మన్‌గా, ఖానాపురం ఎంపిపిగా పనిచేశారు. ఆయన పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి నర్సంపేట ఎంఎల్ఎ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆశిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం, దూడల సాంబయ్య, ఎండి మసూద్, ఎండి బాబ, గాజుల రమేష్, దండె రతన్‌కుమార్, బిట్ల మనోహర్, కొప్పు అశోక్, మహేందర్, రమేష్, అయూబ్ ఖాన్, దేశి సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ సీటు సాధించిన శాంతినికేతన్ విద్యార్థి



**ప్రజాపక్షం/టేకుమట్ల:** జయశంకర్ జిలామండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలకు చెందిన జే.వ్యోం జనవరి 20న నిర్వహించిన జవహర్ నవోదయ పాఠశాల ప్రవేశ పరిక్షలో సీటు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వేల మంది పోటిపడ్డ పరీక్షల తమ పాఠశాల విద్యార్థి విజయం సాధించడం మండలంలోని మా శాంతినికేతన్ పాఠశాలకు వరుసగా ఐదు సార్లు నవోదయ సీట్లు సాధించడం చాలా సంతోషకరం అని తెలిపారు.పాఠశాలలో విద్యార్థులకు నాణ్యత విద్యను అందించడం మా పాఠశాల గోప్పతనం అని అన్నారు.

# నేడు సర్వాయి పాపన్నగౌడ్ 314వ వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/నర్సంపేట :** తొలి బహుజన వీరుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 314వ వర్ధంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని, నియోజకవర్గ, మండల కేంద్రాలలో సర్వాయి పాపన్నగౌడ్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నర్సంపేట పట్టణంలోని పాపన్నగౌడ్ సెంటర్‌లోని పాపన్న విగ్రహం వద్ద ఉదయం 10గంటలకు వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**ప్రజాపక్షం/నర్సంపేట:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని 161,162లో బూత్‌లలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించారు. అనంతరం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. మరోసారి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ చేరికల కమిటి చైర్మన్ డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తిపన్నుపై రాయితీని సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/తొర్రూరు:** ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించే వారికి వచ్చే రాయితిని సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు మున్సిపల్ కమీషనర్ పి. శాంతి కుమార్ కోరారు. సోమవారం తొర్రూరు మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలకు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు ఈనెల 1 నుండి ఈనెల 30 వరకు తెలంగాణ ప్రభుత్వం ఆస్తి పన్నుపై 5 శాతం రిబేట్ ఇస్తున్నదని, కావున తొర్రూరు మున్సిపాలిటీ ప్రజలందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆస్తి పన్ను చెల్లించాలన్నారు. ఆస్తిపన్ను వసూళ్లతో మున్సిపల్ ఆదాయం పెరిగి మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు నిధుల కొరత ఉండదన్నారు. పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ సీటు పొందిన హరీష్ అకాడమీ విద్యార్థి



**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ :** మహబాదు జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని న్యూ హరీష్ అకాడమీ విద్యార్థి గొడిశాల జోగేష్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించినట్లు అకాడమీ నిర్వాహకులు తండా హరీష్ తెలిపారు. ఆదివారం వెలువడిన నవోదయ ఫలితాలలో అకాడమీ విద్యార్థి జోగేష్ డివిజన్‌లోని దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామానికి చెందిన వాడని, ప్రవేశ పరీక్షలో మంచి ప్రతిభ కనబర్చి సీటు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా జోగేష్ తండ్రి నగేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు జోగేష్‌ను అభినందించారు.

## తీహార్ జైల్లో ఉన్న కవితను పరామర్శిస్తే బాగుండేది



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** తిహార్ జైల్లో ఉన్న కవితను కేసీఆర్ పరామర్శిస్తే బాగుండేదని కాంగ్రెస్ పార్టి ఓబీసీ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పర్యటన విడ్డూరంగా ఉందని, పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో నష్టపోయిన రైతులను ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ పాలనలో వడగండ్ల వాన పడితే వేల ఎకరాలలో రైతులు నష్టపోతే ఎకరానికి రూ.10వేల నష్టపరిహారం ఇస్తామని చెప్పి ఇచ్చిన మాట కూడా నిలబెట్టుకోకుండా రైతులను మోసం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతి పక్షంలో ఉన్నపుడు ఒక రైతుకు రూ.5లక్షలు ఇచ్చిన వ్యక్తి అధికారంలో ఉన్నపుడు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు అధికారం పోవడం తోనే రైతులు గుర్తొచ్చారు అని తెలిపారు.

## వాహనాలు నడిపేటపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** వాహనాలు నడిపేటపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ సాయి ప్రసన్న కుమార్‌లు తెలిపారు. సోమవారం మండలంలోని మైలారంవిస్నూర్ గ్రామాల మధ్య మూల మలుపు వద్ద కారు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనదారున్ని తప్పించబోయి ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు. కారులో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఘటన స్థలానికి చేరుకున్న పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ సాయి ప్రసన్నకమార్‌లు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. వాహనాలు నడిపేటపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని వారు తెలిపారు.

## రైతుబంధు పేరుతో కోట్ల రూపాయల స్కామ్ చేసిన కేసీఆర్



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** రైతుబందు పేరుతో కోట్ల రూపాయల స్కామ్ చేసింది కేసీఆర్ అని కాంగ్రెస్ పార్టి మండల ఇంచార్జి నూకల బాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేసీఆర్ కుంభకర్ణ నిద్ర లేచాడని, ప్రజలను మోసం చేయడానికే ఆదివారం దేవరుప్పులకు వచ్చాడన్నారు. గత 6 నెలల నుంచి కుంభకర్ణుని లాగా ఫామ్‌హౌస్‌లో నిద్రపోయి తనకు లభించిన అత్యుత్తమ రాజ్యాంగ పదవిని అవమానించి ఫామ్‌హౌస్‌కే పరిమితపై పాలనను మరిచిన వ్యక్తి మీరు కాదా, పంటలు ఎండిపోవడానికి కారణం మీ పాపాలు కావా అన్నారు. అధికారం పోయే సరికి భవిష్యత్తులో కటకటాల పాలవుతుందనే భయంతో యాత్రల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, రమేష్, దిడిగ రమేష్, కనకయ్య గౌడ్, నరేష్, అఖిల్, స్వామి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు భూపాలపల్లి ప్రధాన ఆస్పత్రి వైద్యురాలు వంకదారు సుస్మిత సోమవారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అర్చకులు నరేష్ తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన డాక్టర్ సుస్మితకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# ఎన్నికల ప్రచారం నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్ సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ములుగు జిల్లా, ఏటూరునాగారం మండలంలోని దోడ్ల కొత్తూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ, గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందని ఎండాకాలం నీళ్ళతో చాలా ఇబ్బందిగా ఉందని, రోడ్ల సౌకర్యం లేదని తెలిపారు. మంత్రి సీతక్క మీ సమస్యలను ముందుగా గ్రహించి దొడ్ల కొత్తూరు గ్రామానికి బోర్లు, పైపు లైన్ మంజూరు చేయించారని అన్నారు దొడ్ల కొత్తూరు గ్రామంలో నీటి సమస్యను, రోడ్స్ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మిషన్ భగీరథ పేరు మీద 70 వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసిన ప్రతి గ్రామానికి ఏజెన్సీ గ్రామాలకు మంచి నీళ్లు ఇవ్వలేకపోయారని మిషన్ భగీరథ పేరు చెప్పి బోర్లు వేయకుండా అడ్డుకున్నారని,నీళ్ళు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామ పెద్దల సహకారంతో పోలీసు అధికారుల సహకారంతో ఫారెస్ట్ అధికారుల సహకారంతో కచ్చితంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వాడలకు కూడా మంచినీళ్లు అందించే ప్రయత్నం చేస్తామని అన్నారు.మిషన్ భగీరథ పేరు మీద వృధా ఖర్చు చేసినారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడు నెలల కాలంలోనే 300 కోట్ల రూపాయలతో నియోజక వర్గంలో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఏటూరునాగారం మండలం లో ఎన్ఆర్ఈజీఎస్ కింద 2కోట్ల.15 లక్షల రూపాయలు జరిగాయని, 62 లక్షల రూపాయలతో ఎస్ డి ఎఫ్ గ్రాంట్ కింద పనులు జరుగుతున్నాయని చల్పాక , పెద్దవెంకటపూర్ టెండర్ కాంట్రాక్టర్లతో మాట్లాడి త్వరగా అభివృద్ధి పనులు చేయాలని, మీకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా నేను మీకు సహకరిస్తానని చెప్పడంతో కోట్ల రూపాయల పనులు కూడా మండలంలో జరుగుతుందని అన్నారు. క్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,సెల్ మండల అధ్యక్షుడు చేల వినయ్ కుమార్,మండల కార్యదర్శి ముద్రబోయిన రఘు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్ సర్దార్ పాషా,పాపారావు, తిప్పనపల్లీ రవీందర్, కోగిలాల రాజు, ప్రజలు పాల్గొన్నారు.

# కనకదుర్గామాత విగ్రహ పునర్ ప్రతిష్ఠాపన మహోత్సవం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని ఎల్లారెడ్డి గూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ మడికంటి మాధవి మధు ఆద్వర్యంలో దాతల సహకారంతో గ్రామంలో నూతనంగా పునర్ నిర్మాణం చేపట్టిన దుర్గామాత ఆలయంలో శ్రీకనక దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులైన సాయిశర్మ, చొల్లేటి సంతోష్ శర్మ, వరుణ్ శర్మ, సాకేత్ శర్మ, పిండిపోలు శ్రీనివాస శర్మలచే వేద మంత్రోచ్చారణల నడుమ కనక దుర్గా మాత ఆలయ పునర్ నిర్మాణ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడికంటి మాధవి మధు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పూజాది కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజ కార్యక్రమాలు ముగిసిన అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన విగ్రహ దాతలైన అనుముల సునీతసుధాకర్‌లను ఈ సందర్భంగా గ్రామస్థులు అభినందించారు. మంగళవారం గ్రామస్థులు అత్యంత భక్తి శ్రద్దలతో కనకదుర్గా మాత అమ్మవారికి బోనాలతో తరలి వచ్చి గ్రామస్థులను పిల్ల పాపలతో, పాడి పంటలతో చల్లంగా చూడు తల్లి అంటూ వేడుకుంటూ బోనాలు సమర్పించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఏ ఇంట చూసినా బంధువులతో సందడి వాతావరం నెలకొంది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మడికంటి మాధవిమధు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేవునిపట్ల ఆధ్యాత్మిక చింతనతో భక్తి బావం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వాహకులు, గ్రామ ఉప సర్పంచ్ గంపల కుమార్, కమిటి సభ్యులు దిగోజు సాంబచారి, బైరగోని బాలరాజు గౌడ్, ఆలేటి సాంబయ్య, పర్వత సుమన్, అనుముల రామచంద్రయ్య, పెంతల ఎల్లారెడ్డి, గంపల నర్సయ్య, పెంతల మల్లారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మార్కెట్ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** ఇల్లంద మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్డిఏ డిఆర్డిఓ కౌసల్య దేవి హాజరై కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బృందావన మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను మండల సంఖ్య బృందం, జిల్లా వ్యవసాయ అధికారి ఉష దయల్ తో కలిసి ప్రారంభించామన్నారు. రైతులు ఇసుక, మట్టి, తాలు లేకుండా నాణ్యత గల ధాన్యాన్ని తీసుకొని వచ్చి నిర్వాహకులకు సహకరించాలని సూచించారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా 9 మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవి డిపిఎం భవాని, ఎంపీడీవో వెంకటరమణ, ఏపీఎం వేణు మండల అధ్యక్షలు అరుణ కార్యదర్శి తుల్లా శ్రావణి సీసీలు గోలి కొమురయ్య రమేష్ అనిల్ కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి, రేవతి బోయిన రజిత బొమ్మెర పద్మ గ్రామైక్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మౌనిక నజీమా స్వప్న జిపి, మార్కెట్ కార్యదర్శులు వివోఏలు కత్తి స్రవంతి పద్మ రమ్య శోభ ఏఈఓ తదితరులు పాల్గొన్నారు.

# వి మార్ట్‌లో నిలువు దోపిడీ..

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వి మార్ట్‌లో వినియోగదారులపై నిలువు దోపిడి చేస్తున్నారు. వినియోగదారులు తాము నెలంతా కష్టపడి ఒకేసారి అన్ని వస్తువులు ఒకే చోట దొరుకుతున్నాయి కదా అని సూపర్ మార్కెట్ వస్తే వి మార్ట్ యాజమాన్యం ఆఫర్ వస్తువులపై చార్జీల మోత మోయిస్తూ మోసం చేస్తున్నారని వినియోగదారులు మండిపడుతున్నారు. ఆఫర్ వస్తువులను విడివిడిగా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదే విషయంపై యాజమాన్యాన్ని ప్రశ్నించగా సిబ్బంది తప్పిదం వల్ల జరిగిందని యాజమాన్యం దురుసుగా ప్రవర్తిస్తున్నారని వినియోగదారులు వాపోయారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగిన యాజమాన్యం ప్రవర్తనలో మార్పు రాకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు వి మార్ట్ చేస్తున్న మోసాలను అరికట్టి కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు విజ్ఞప్తి చేశారు.



# గ్రామకమిటీల సహకారంతో రైతులకు మరింత సేవలందిస్తాం



ప్రజాపక్షం/శివ్వంపేట: గ్రామాలలో చేపడుతున్న సేవలను మరింతగా విస్తరిస్తామని సెహగల్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ జైసెహగల్ అన్నారు. సెహగల్ సంస్థ రాష్ట్ర ప్రతినిధులు సురిసి సింగ్, నవనీత, సలావుద్దీన్ తో కలిసి మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల, లింగోజీగూడ, ఎదుల్లా పూర్ గ్రామాలలో కోపోర్ట్ సంస్థ, గ్రామకమిటి సహకారంతో ఎస్ఎం సెహగల్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన చెరువుల పున రుద్ధరణ, కుంటల అభివృద్ధి, సోలార్ లైట్లను సోమవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సెహగల్ సంస్థ డైరెక్టర్ జైసెహగల్ మాట్లాడుతూ రైతులు సాగు చేస్తున్న పంట పొలాలకు ఒండ్రు మట్టిని తరలించడం ద్వారా ఆఖా ములన్నీ మరింత సారవంతంగా తయారయ్యేందుకు దోహద పడుతాయనే ఉద్దేశ్యంతోనే సెహగల్ సంస్థ రైతుల పొలాలకు మట్టిని తరలించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇత రులపై రైతులు ఆధారపడకుండా సెహగల్ సంస్థ ద్వారా రసాయన మందుల పిచికారీ డబ్బాలను అందించడం జరిగిన దని ఆయన గుర్తుచేశారు. గ్రామా లలో కోపోర్ట్ సహకారంతో సోలార్ లైట్లను ఏర్పాటు చేయ డంతో గ్రామలన్నిటిని కాంతి మయం చేయడం జరిగినదని ఆయన అన్నారు. చెరువులు, కుంటల అభివృద్ధి పనులను సంపూర్ణంగా చేయించిన సెగ హల్ సంస్థ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈకార్యక్ర మంలో పిల్లుట్ల సర్పంచ్ పెద్దపులి రవి, ఆలయ కమిటీ చైర్మన్ హంసాన్ పల్లి రాఘవరెడ్డి, పిల్లి పెద్ద వెంకటయ్య, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బాసంపల్లి శ్రీధర్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ బుర్ర మహేష్ గౌడ్, గ్రామకమిటీ సభ్యులు గుల్ల య్యగారి సుదర్శన్, పిల్లి శివకుమార్,బుర్ర అనిల్ గౌడ్, సంఘ్ర సీఆర్ఐ సత్యనారాయణ, గౌడ సంఘం అధ్యక్షులు చిన్న బుర్ర పోచగౌడ్,కామారం కిషోర్ రెడ్డి, బండారి ఆంజనే యులు,వీడిఓ నాయిని ఘంటాల సుజాత, సెహగల్ సంస్థ ప్రతినిధులు సునీల్, నారాయణ, కుమార్, పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల కోడ్ నియమాలను పాటించండి



ప్రజాపక్షం/మంగపేట: మంగపేట మండలం తిమ్మంపేట క్రాస్ రోడ్డు వద్దా ఉదయం పార్ల మెంట్ ఎన్నికల కోడ్ సంద ర్భంగా మంగపేట ఎస్ ఐ గోదారి రవికుమార్ బుర్గంపహాడ్ వరం గల్ ప్రధాన రహదారి లో వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తని ఖీలు చేశారు పలు వాహనదారులకు పలు సూచనలు చేశారు. రాత్రి ప్రయాణం చేయకండి ప్రభుత్వం నిషేధించిన వస్తువులను తీసుకురాకండి అందరికి డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి కార్డు హెల్మెట్ తప్పకుండా అందరికి ఉండాలి మద్యం డబ్బులు అధిక మొత్తంలో ఉండకూడదు తప్పనిసరి అయితే వాటికీ సరైన పత్రాలు చూపిం చాలి. పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఎవ్వరైనా ఉల్లంగిస్తే ప్రభుత్వం వారిపై తగిన చర్యలకు తీసుకోబడును అని ఎస్ ఐ రవికుమార్ అన్నారు. వీరి వెంట సివిల్ సి ఆర్ పి ఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.

## విదేశాలకు వెళ్తున్న శ్రీనివాస్‌కు సన్మానం



ప్రజాపక్షం/మంగపేట: మంగపేట మండలం తిమ్మంపేట జడ్పీఎస్ పాఠశాలలో చదువుకున్నటువంటి గోమస శ్రీనివాస్ పి హెచ్ డి ఇండియా లో పూర్తి చేసుకుని పై చదువుల రీత్యా రష్య దేశానికి వెళ్తున్న క్రమంలో గోమాస శ్రీనివాస్ ను సోమవారం తిమ్మంపేట లో దళిత సంఘాల తరుపున మాల మహానాడు మండల కమిటీ అధ్యక్షులు మైప కుల లాలయ్య ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయ కులు తనతో చదువుకున్న విద్యార్థులు తోటి మిత్రులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం

కమలాపూర్, ప్రజాపక్షం: కమలాపూర్ మండల వ్యాప్తంగా రైతులు పడుతున్న గోసే కమలాపూర్ మండల తహశీల్దార్ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని బిజెపి కమలాపూర్ మండల శాఖ పక్షాన మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి తహశీల్దార్ కార్యా లయంలో మండల ప్లానింగ్ అండ్ స్టాటస్టికల్ ఆఫీసర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం సాయం చేస్తా మన్న 10వేల రూపాయల సాయం త్వరితగతిన అందించాలని, అధికారంలోకి రాగానే రైతులకు, కౌలు రైతులకు రూ. 15ల చొప్పున రైతు బంధును అందిస్తానని మాట తప్పిందని, రైతులకు గిట్టుబాటు ధర కింద 500 రూపాయల బోనస్ వెంటనే ప్రకటించా లని డిమాండ్ చేశారు. ఐకెపి సెంటర్లను తెరిచి చివరి గింజ వరకు తాలు, తరుగు లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు. అలాగే 2 లక్షల రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు ర్యాకం శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు భోగి బిక్షపతి, పంజాల సారయ్య, మండల కిసాన్ మోర్చా ప్రధాన కార్య దర్శి పెండ్యాల తిరుపతి రెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షులు పుస్కూరి రాంబాబు, కుమారస్వామి, కుమార్ పాల్గొన్నారు.

## ఉరివేసుకుని యువకుడు మృతి



ప్రజాపక్షం/వెల్దుర్తి: మనస్తాపానికి గురై యువ కుడు ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దామరంచ గ్రామంలో ఆది వారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్ఐ నవతగౌడ్, కుటుంబ సభ్యులు సోమవారం తెలి పిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన దోమల రవి (23) తల్లిదండ్రులతో కలిసి వ్యవసాయపనులు, కోళ్ళఫారం పనులు చేసు కుంటు జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం రవి తల్లిదండ్రులు పని నిమిత్తం ఊరికి వెళ్లారు. రవి తల్లి దండ్రులు సాయంత్రం తమ కోళ్ళఫారం వద్దకు వచ్చి రూమ్‌లో చూసే వరకు ఉరి వేసుకుని విగ తాజీవి కనిపించాడు. వెంటనే రవిని తూప్రాన్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే రవి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. రవి ప్రేమించిన అమ్మాయి వేరే వ్యక్తితో నిశ్చితార్థం కావడంతో మనస్తాపానికి గురై కోళ్ళఫారంలో ఉరివేసుకుని మృతి చెంది నట్లు తెలిపారు. మృతుడి తండ్రి పుండరీకం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాంను తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## గిరిజన మహిళకు కుట్టు మిషన్ అందజేత



ప్రజాపక్షం/కేసముద్రం: పట్టణం బిడి తండాకు చెందిన రేష్మ దేవా దంపతుల రిసెప్షన్ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించి తల్లిదండ్రులను కోల్పో యిన అనాధ అయిన గిరిజన బిడ్డ రేష్మ కు పెళ్లి కాను కగా కుట్టు మిషన్ బహుకరించి అక్షింతలు వేసి నిండు నూరేళ్ల చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీ ర్వదించారు. సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్య క్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. తల్లిదండ్రులను కోల్పో యిన గిరిజన బిడ్డ రేష్మ వివాహానికి తండావాసులు అందరూ వారికి తోచిన సహాయార్థం అందజేసి తన వివాహ వేడుకను ఘనంగా జరిపించి ఉదారతను చాటు కున్నారు. అంతేగాక పలువురు పెద్దలు వారికి తోచిన సహాయాన్ని అందజేసారు. సేవాగుణం కలిగిన సమ్మయ్య గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ రిసె ప్షన్ వేడుకలో వీరితోపాటు చిట్ల సంపత్,అజ్మీర రమేష్, వాంకుడోత్ రాజా నాయక్,కొండేటి కళాధర్, ఆయుబ్, ఖాన్,గొట్టం రమేష్,భానోత్ బాలు, నాయక్,వాంకుడోత్ సీతారాం, భూక్య బిచ్చు, బానోత్ చక్రు,భూక్య దుశ్యంత్,భానోత్ రమేష్,బానోత్ మారుతి, గుగులోత్ విజయ్,రవి నాయక్, భరత్,భానోత్ వీరన్న, బిడి తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశం చారు.సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 32 దరఖాస్తులను జిల్లా కలె క్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధా న్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారు లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్



ప్రజాపక్షం/కేసముద్రం : కేసముద్రం మండల కేంద్రంలోని మార్కెట్ బజార్ లో బనిశెట్టి రైతు చికెన్ బజార్ ప్రాంగణంలో ప్రయాణికులు ప్రజల దహర్తి తీర్చేందుకు పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ చలివేం ద్రాన్ని ఏర్పాటు చేయగా సోమవారం శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ ప్రారంభోత్సవం చేసి ప్రజలకు త్రాగునీరును అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబటి మహేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మురళి, విలేజి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఇనుగుర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, యువజన కాంగ్రెస్ నాయకులు అల్లం గణేష్, చిన్న వెంకన్న, నాగన్న తరాల వీరేష్, పాస్టర్ శ్రీధర్, మండల కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కుటుంబ సభ్యులు రాజన్నకు కోడె మొక్కు చెల్లించుకుని గర్భ గుడిలో కొలువుదీ రిన శ్రీ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చక బృందం సురేఖ కు, కుటుంబ సభ్యు లకు ఆశీర్వచనం గావించా రు. ఆలయ అధికారులు మంత్రి కుటుంబ సభ్యుల తో పాటు స్థానిక శాసనస భ్యులు ఆది శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ లకు స్వామి వారి ప్రసాదం చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.

## రిటైర్మెంట్ కార్మికునికి ఏఐటియుసి ఆధ్వర్యంలో సన్మానం



ప్రజాపక్షం/ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి ఏరియాలోని కెటికె 5 ఇంక్లైన్‌లో పని చేసి సోమవారం పదవి విరమణ పొందిన మెట్టు చంద్రయ్యను ఏఐటియు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..పదవి విరమణ అనంతరం సెకండ్ ఇన్నింగ్ జీవితం సాఫీగా సాగిపోవాలని ఏఐటి యుసి నాయకులు ఆకాంక్షించారు. ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ డోర్నాల తిరుపతి అధ్యక్షతన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో ఏఐటియు వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్,బ్రాంచ్ నాయకులు ఆసీఫ్ పాష,ఫిట్ కమిటి సభ్యులు పి.నారాయణ మూర్తి,పిరా మన్న,యు కుమారస్వామి,వి రాజేందర్,బి వీరన్న టి శ్రీనివాస్,కె ప్రభాకర్,సుధాకర్ కె తిరుపతి,ఎం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు



ప్రజాపక్షం/సదాశివపేట : హజ్రత్ మహబూబ్ భాషా వర్ధంతి సందర్భంగా ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపును సదాశివపేటలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఇన్సాజిల్లా కార్యదర్శి షఫీ మాట్లాడుతూ మహబూబ్ భాషా వర్ధంతి సంద ర్భంగా ప్రతి అమావాస్య, పూర్ణిమ ఎంతో మంది భక్తులు దూర ప్రాంతాల నుండి వస్తుంటారాన్నరు. వారికి మోకాళ్ల ,మోచేతులు కీళ్ల, సంబంధించిన మందులను ఉచితంగా పంపిణి చేయడం జరుగు తుందన్నారు. ప్రజల నుండి మంచి స్పందన వస్తోంది కావున క్యాంపును నిర్వహిస్తున్నట్లు ఇన్సాఫ్ ప్లాన్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎం తాజుద్దీన్ ఎండి శుభాస్, ఎండి గోపాల్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొబెల్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ హైస్కూల్ లో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రీప్రైమరి విద్యార్థిని విద్యార్థులకు స్కూలు ఆవరణలో నర్సరీ, ఎల్కేజీ,యూకేజీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ల్యాదల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చిన్నప్పటినుండే ఒక గోల్ తో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. ఇప్పటినుండే కష్టపడి చదివి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు పబ్బ శివ శంకర్ గౌడ్,సుంకరి జగ్గారెడ్డి, ల్యాదాల యాదగిరి గౌడ్, ఉపాధ్యాయులు శ్రీవిద్య, సరిత, శ్రీధర్, రాధిక, పావని, రాజ్ కుమార్, సుష్మ, రమేష్, శ్వేత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా చూడాలి



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా చూడాలని ఎంపీడీవో ఎల్ భాస్కర్ అన్నారు. సోమవారం గణపురం గ్రామాలలో మంచినీటి పైప్ లైన్లను,వాటర్ ట్యాంకులను మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంత్, పరమేశ్వరి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మిషన్ భగీరథ పైప్ లైన్లు ఎక్కడ లీకేజీ అయినా తమకు చెప్పాలన్నారు. వాటర్ ట్యాంకుల ప్రాంతంలో లీకేజీలు లేకుండా చూసుకోవాలన్నారు. లీకేజీలతో మంచినీరు కలుషితమై ప్రజలు అనారోగ్యాల పాలయ్య అవకాశ ఉందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్తగా మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి పరిశీలిస్తున్నట్లు ఎంపీడీవో భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ లేకుండా ఆర్‌బిఐనే లేదు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** అంబేద్కర్ లేకుంటే ఆర్‌బిఐనే లేదని కరెన్సీపై అంబేద్కర్ పోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరషురామ్ అన్నారు. ఆర్‌బిఐ 89వ వార్సికోత్సవం సందర్భంగా సోమవారం జనగామలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జేరిపోతుల పరషురామ్ మాట్లాడుతూ బ్యాంకులు అన్నింటిని కలిపి 1921 జనవరి 27న ఇంపీరియల్ బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1934లో సెంట్రల్ బ్యాంక్‌గా 1935లో ఆర్‌బిఐగా ఏర్పడిందన్నారు. ఇది కేవలం అంబేద్కర్ మూలంగానే జరిగిందన్నారు. అందకే కరెన్సీ నోటీపై అంబేద్కర్ పోటో ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ పోటో సాధన సమితి నాయకులు పిడుగు ఆశీర్వాదం, జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పారపు ప్రసాద్, తాళ్ళపల్లి ఎల్లేష్, జేరిపోతుల రఘు తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుండి జారిపడ్డ గీతా కార్మికుడు



**ప్రజాపక్షం/ధర్మసాగర్:** హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండలములోని తాటికాయల గ్రామానికి చెందిన గీతా కార్మికుడు కోతి సర్వయ్య30ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై సోమవారం జారిపడడంతో తీవ్రగాయాలు కాగ వైద్యంకోసంహైదరాబాద్ నిమ్స్‌కు తరలించాగా చిక్సిత పోందుతూ మృతిచెందారు సర్వయ్యను ప్రభుత్వం నుండి అదుకోవాలని గౌడ సంఘం నాయకులు కనుకటి యదగిరి ప్రభుత్వని డిమాండ్ చేశారు.

# త్వరలో హస్తం గూటికి తాజా మాజీప్రజాప్రతినిధులు




**ప్రజాపక్షం/వేలేరు:** తెలంగాణ రాష్ట్రంలో జరుగబోతున్న ఎన్నికల నేపధ్యంలో బిఆర్ఎస్ పార్టీలోని రాజకీయపరిణామాలనేపధ్యంలో ఎంఎల్ఎలు,ఎంపీలు,తదితర ముఖ్యనాయకులు పార్టీని వీడుతున్న తరుణంలో స్టేషన్‌ఘన్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎంఎల్ఎగా గెలుపొందిన కడియం శ్రీహరి ఆదివారం తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ దీపాదాస్‌మున్షీ,వేంనరేందర్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రేస్‌పార్టీలో చేరిన సంగతి విధితమే ఐనప్పటికీ ఎంఎల్ఏ కడియం శ్రీహరి అడుగుజాడలోనే హనుమకొండ జిల్లా వేలేరు మండలాధీశుడు(ఎంపిపి) కేసిరెడ్డి సమ్మిరెడ్డితో సహామరికొంతమంది తాజా మాజీప్రజాప్రథినిధులు త్వరలోనే బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రేస్ పార్టీలో చేరడానికి సిద్దంగా ఉన్నారనే సమాచారం. గతపదేల్లు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా నియోజకవర్గంలో కడియం వర్గీయులం ప్రతిపక్షపాత్ర పోషించినట్లుగానే ఉన్నామని నేడు ఎంఎల్ఏ కడియం శ్రీహరి నిర్ణయం మేరకు ఆయనఅడుగుజాడలలోనే ఉంటామని అంటున్నారు.కొంత మంది తాజామాజి ప్రజాప్రథినిధులు వివరాలప్రకారం తెలంగాణకోసం ఎంతో మంది ప్రాణత్యాగంతో ఏర్పడిన తెలంగాణ గతపదేల్లలో కుటుంబపాలనకే అంకితమవ్వగా కేసిఆర్ దురహంకారవ్యవస్థతో ఒంటెద్దురాజకీయ పోకడలను ద్రుష్టిలో ఉంచుకొని ప్రస్తుత రాజకీయ పరిణామాలనేపధ్యంలో బిఆర్ఎస్ పార్టీని వీడి త్వరలోనేహస్తం గూటిలో చేరుతారనే సమాచారం.వేలేరు మండలముద్దు బిడ్డ ప్రస్తుతం జనగామ ఎంఎల్ఏ పల్ల రాజేశ్వర్‌రెడ్డి ని చూసి ఇన్నేల్లు పార్టీలోఉన్నామని ఇప్పుడుకూడా ఇంకాకొంత మంది బిఆర్ఎస్ పార్టీలోనే ఉండాలా లేదా అనే డైలమాలో బిఆర్ఎస్ శ్రేణులు ఉన్నట్లు తెలిసింది ఐనా కొంతమంది త్వరలోనే బిఆర్ఎస్ పార్టీని వీడి హస్తంగూటిలో చేరడంవలన వేలేరు మండలంలో కూడా బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందేమోనని మండలంలో విభిన్నవర్గాల భోగట్ట.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మద్దతు ధర



**ప్రజాపక్షం/గీసుకొండ:** ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు లభిస్తుందని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి అన్నారు. సోమవారం మండలంలోని ఊకల్‌లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం వరి ధాన్యానికి మద్దతు ధర అందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనలకు లోబడి నడుచుకోవాలని లేనిపక్షంలో వారిపై చర్యలు తప్పవన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబోసుకొని 16 శాతం తేమ కల్గిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాల్, డీఆర్డీఓ కౌసల్యదేవి, డీసీఓ సంజీవ్‌రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాదరావు, ఎంపీడీఓ కృష్ణవేణి, ఎంపీఓ ఆడెపు ప్రభాకర్, ఏఓ హరి ప్రసాద్‌బాబు, ఏపీఎం సురేష్, ఏఈఓ రజిని, బ్యాంక్ మేనేజర్ హరికృష్ణరావు, రమేశ్, బ్యాంకు మేనేజర్ రామకృష్ణారావు, సీఓ రమేశ్, బాలాజీ పాల్గొన్నారు.

## ప్రకృతి వనం.. కనిపించని పచ్చదనం



**ప్రజాపక్షం/సంగెం:** గత ప్రభుత్వం ప్రతీ గ్రామానికి ఒక పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటుచేశారు. లక్షలు వెచ్చించి గుంతలు తీసి మొక్కలు నాటారు. కాని వాటి సంరక్షణ మరిచారు. దీంతో నాటిన మొక్కలు ఎండిపోయి పల్లె ప్రకృతి వనం నేడు వెలవెలబోతుంది. పైన కనపడుతున్న చిత్రం సంగెం మండలం ఆశాలపల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలోనిది. ఈ పల్లె ప్రకృతి వనంలో చుట్టూ ఫిన్సింగ్, బోర్డు ఏర్పాటుచేయాల్సి ఉన్నప్పటికీ ఏర్పాటుచేయలేదు. ప్రకృతి వనంలో బోరు మోటారు ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో పల్లె ప్రకృతి వనంలోని చాలా మొక్కలు ఎండిపోయాయి. మొక్కలకు నీళ్లు పోసేందుకు గ్రామపంచాయతీకి ప్రత్యేకంగా ట్యాంకర్ ఇచ్చారు. నిర్వహణ కోసం మల్టీపర్పస్ సిబ్బందిని నియమించారు. పర్యవేక్షణ లోపంతో పల్లె ప్రకృతి వవనాలు అంతరించిపోతున్నాయి. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకొని కొద్దిపాటి మొక్కలైనా కాపాడి ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్తగా మొక్కలు నాటి వనాన్ని సంరక్షించే చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## జనగామ కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి... సిపిఎం



**ప్రజాపక్షం/జఫర్గడ్ :** జఫర్గడ్ సిపిఎం నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ పాషా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యకర్తలకు సమావేశం లో మాట్లాడుతూ సిపిఎం నేతల పట్ల దురుసుగా ప్రవర్తించి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సంబంధించిన అంశాల పైన ఎన్నికల రిటర్నింగ్ అధికారైన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ పాషా దృష్టి కి తీసుకెళ్లేందుకు కలెక్టర్ కార్యాలయానికి సిపిఎం ప్రతినిధి బృందం వెళ్లడం జరిగిందని కలెక్టర్ ను కలుస్తామని సీసీ సమాచారం చెప్పగా ఎన్నికలు అయిపోయేంత వరకు రాజకీయ పార్టీ నాయకులు కలెక్టర్ ను కలవద్దని చెప్పారని కాగా ఈ వైఖరి సరైనది కాదు కలెక్టర్ కు విషయం చెప్పేది ఉంది ఒకసారి అడగమని మళ్లీ చెప్పగా ఒకరినే రమ్మంటాడు సారు అని అతను చెప్పడం జరిగిందన్నారు. సిపిఎం నేతలపై అనుచిత వాక్యము వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, నల్ల తీగల శ్రీనివాస్, ఇక్బాల్, శ్రవణ్, సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత అధ్యక్షులుగా జనర్ధన్



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** నరేంద్ర మోడీ మూడోసారి భారత ప్రధానమంత్రి పని చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కి దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నాపై ఉన్న నమ్మకంతో దళిత మోర్చా జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం కి ములుగు జిల్లా కమిటీ నాయకులకు నాకు సహకరించిన ఏటూరునాగారం మండల అధ్యక్షులు గాడి చర్ల రాజశేఖర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. పార్లమెంట్ అభ్యర్థి సీతారాం నాయక్ గెలుపు కోసం అన్ని వర్గాలను కలుపుకొని గెలుపే లక్ష్యంగా పనిచేస్తాను. బీజేపీ పార్టీ కోసం నిరంతరం కష్టపడతాం ములుగు జిల్లా దళితులు అభివృద్ధి చెందాలంటే బీజేపీ ఓటు వేసి ప్రధానమంత్రి మూడోసారిగా ఎన్నిక చెయ్యాలని కోరారు.

## భవన నిర్మాణ రంగాల కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



**ప్రజాపక్షం/ధర్మసాగర్:** భవన నిర్మాణ రంగాల కార్మికులను ప్రభుత్వం అదుకోవాలని బిఎన్ఆర్‌కె రాష్ట్ర కార్యధర్శీ గిన్నారపు మహేందర్ అన్నారు.హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలములోని మల్లక్‌పల్లి గ్రామ భవన నిర్మాణ రంగాల కార్మికుల సమావేశాము సోమవారం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిఎన్ఆర్‌కె రాష్ట్ర కార్యధర్శీ గిన్నారపు మహేందర్ విచ్చేసి మాట్లాడుతూ.కార్మికుల సమాస్యలపై నిరంతరం పోరాటలు చేయటం జరుగుతుందని సంఘని బలోపేతం కోసం కమిటిలను వేయటం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం కార్మికులను అదుకోవాలని డిమాండ్ చేశారు. మల్లక్‌పల్లి గ్రామకమిటి ఎన్నిక:మల్లక్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా గిన్నారపు రవి,ఉపాధ్యక్షులు బైరపక చిన్న,కార్యధర్శీ కూమార్,తాటికాయల వేంకటస్వామి,కోశాధికారి సింగాపురం సతీస్,కమిటి సభ్యులుగా సదానందం,మల్లయ్య,రాములు,శంకర్,రాజు,రమేష్, వెంకటేష్,ఇమ్మానేయల్,యాదగిరిలను ఎన్నుకోవాటం జరిగిందని తెలిపారు.

## జ్వాలా ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలంలోని తెలంగాణ సెంటర్ లో సోమవారం పోలీస్ శాఖ జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం చలివేంద్రం నిర్వహిస్తున్నాము. ఈ సారి పోలీస్ శాఖ మాకు సపోర్ట్ చేస్తూ మాతో కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఏటూరునాగారం ఏఎస్పి గితే మహేష్ బాబాసాహెబ్ మాట్లాడుతూ జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు చేస్తున్నటి వంటి సేవలను అభినందిస్తూ ప్రజలకు మంచిచేసే ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏటూరినాగారం సి ఐ మండల రాజు మంగపేట ఎస్ఐ రవికుమార్, ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ పోలీస్ శాఖ మంగపేట మండల ప్రజలు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## వేసవి వడ దెబ్బలు తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** వేసవి వడ దెబ్బలు తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి క్రాంతి సూచించారు. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరిగినందున వడదెబ్బ సుఖ కుండా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనివడదెబ్బ ప్రభావాలపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. సోమ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గ ప్రత్యేకాదికారుల ,ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీర్లు మండల ప్రత్యేక అధికారులు డివిజనల్ పంచాయతీ అధికారులు ఎంపిడిలోలు ఎంపిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, క్యాప్ వంటివి వినియోగించాలన్నారు. వాటర్ ఎక్కువగా తీసుకోవాలని ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులోకి ఉంచాలన్నారు. ఎంపిఎం పిఓలకు పీల్డ్ సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని పట్టణాలలో ,గ్రామాలలో సన్ స్ట్రోక్ పై విస్తృత ప్రచారంచేయాలని తెలిపారు. ఎవరైనా వడ దెబ్బకి గురైతే వెంటనే అత్యవసరమైతే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఎస్‌హెచ్ జి గ్రూపులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. వేసవి సెలవుల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లచే ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌళిక వసతుల మెరుగుకు సంబందించిన పనులను వేసవి సెలవులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి క్రాంతి అధికారులను ఆదేశించారు. మౌళిక వసతుల కల్పనతో పాఠశాలల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పాఠశాలలో మిషన్ భగీరథ త్రాగునీటి కనెక్షన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## వెంకట్రామిరెడ్డిని ఎంపిగా గెలిపిద్దాం



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** భారీ మెజార్టీతో వెంకట్రామిరెడ్డిని ఎం.పీగా గెలిపిద్దామని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో బాగంగా సంగారెడ్డి లోని జే ఆర్ఆర్ గార్డెన్స్ లో కొండాపూర్ మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందన్నారు. డిసెంబర్ 9 న ఋణ మాఫీ ,15 వేల రైతు భరోసా ,మహాలక్ష్మి పథకం ద్వారా రూ. 2500 ఆర్థిక సహాయం కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఏమయ్యాయని ప్రశ్నించారు. కార్యక్రమంలో టీఎస్ ఎంఎస్ఐడిఎస్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ,కొండాపూర్, బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు విఠల్ బీఆర్ఎస్ నాయకులు పాండురంగం రాజేశ్వర్‌రావు దేశ్ ప్యాండే కసాల బుచ్చిరెడ్డి ,శ్రీదర్ రెడ్డి, మల్లేశం , రాంచంద్రయ్య గోవర్ధన్ రెడ్డి నరహరి రెడ్డి, మల్లాగౌడ్, రామాగౌడ్ శేఖర్, ప్రవీణ్ ,బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోండి

**ప్రజాపక్షం/దామెర:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని డీపీఎం దాస్ అన్నారు. సోమవారం మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో సిరి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీపీఎం దాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రంగాచారి, ఏఈఓ శివలీల, ఏపీఎం ఝాన్సీ, సీసీ నగేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**సంగెంలో..** మండలంలోని పల్లారుగూడలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ.. ఐకేపీ సంగమేశ్వర(ఎఫ్‌పీజీ) మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారి యాకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటుచేసిన కేంద్రాల్లో అమ్ముకోవాలన్నారు. మధ్య దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మకాలు జరిపి మద్దతు పొందాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాళుకు రూ. 2203, సాధారణ రకానికి రూ. 2183 అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కిషన్, ఎఫ్‌పీసీ అధ్యక్షురాలు లక్ష్మి , రైతులు కుమారస్వామి, కట్టయ్య, సీసీ బొజ్జ సురేష్, కార్యదర్శి అజయ్, నాగమణి, వీవో అధ్యక్షురాలు జ్యోతి, కోశాధికారి సృజన, శ్వేత, సంధ్యారాణి, వీవో అధ్యక్షురాలు పద్మ, స్వరూప, మంగమ్మ, వీవోఏలు యాకయ్య, రజిత, రైతులు స్వామి, వీరస్వామి, సాంబయ్య, చారి, మల్లేశం, ప్రభాకర్, రాజు, చందులాల్, స్వయం సహాయ సంఘం సభ్యులు, మహిళలు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

**పర్వతగిరిలో..** మండలంలోని మాల్యతండా గ్రామపంచాయతీ పరిధిలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వాసు



దేవా గ్రామ సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించారు. కాగా ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2203, కామన్ గ్రేడ్ రకానికి రూ. 2183 ప్రభుత్వ మద్దతు ధర అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కృష్ణమూర్తి, ఏఈఓ రాకేష్, సీసీలు సుధాకర్, రవీందర్, రాజు, వీఓ అధ్యక్షురాలు సుమలత, కమిటీ సభ్యులు, వీఓఏలు యాకస్వామి, రమేశ్, రైతులు, హామీలు పాల్గొన్నారు.

# వారి ధాన్యము కొనుగోలు కేంద్రం ప్రారంభం

### ధర్మసాగర్‌లో



**ప్రజాపక్షం/ధర్మసాగర్:** హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండలకేంద్రములో ప్రాధమిక వ్యవసాయ్య సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం సిఈవో రాజిరెడ్డి ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో వారి కేంద్రలు ప్రారంభించడం జరుగుతుందని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమములో సెంటర్ ఇంచార్జ్ ప్రభుదేవ్,శంశి,అవులు కూమారస్వామి,మురళీకృష్ణ,కూమార్,తదితరులుపాల్గోన్నారు.

### హసన్‌పరిలో



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** మండలంలోని జయగిరి గ్రామంలో సోమవారం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలో కేంద్రాన్ని ఐకేపీ డీపీఎం ప్రకాష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జయగిరి గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఏఈ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, ఐకేపీ సీసీ సదానందం, సాయిబాబా గ్రామైక్య సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లావణ్య, సంఘం సభ్యులు తాళ్లపల్లి కమల, కోల లావణ్య, తాళ్లపల్లి రాణి తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..** మండలంలోని పాపయ్యపేటలో డీఆర్డీఓ కౌసల్యదేవి ఆదేవాల మేరకు ఏపీఎం ముక్కెర ఈశ్వర్, మండల సమైక్య అధ్యక్షురాలు హైమ, గ్రామ సంఘాల ప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులు, వీవోఏలు, రైతులు పాల్గొన్నారు.

### కమలాపూర్‌లో



**ప్రజాపక్షంఃకమలాపూర్** మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిడివో బాబు ప్రారంభించారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలని తెలిపారు. దళారులకు అమ్ముకుని మోసపోవద్దని, రైతు కొనుగోలు కేంద్రంలో విక్రయించి లబ్ధి పొందాలని, ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2203, బి గ్రేడ్ రకానికి 2183 చెల్లించనున్నట్లు తెలిపారు. ధాన్యంతో తేమ శాతం 17 ఉండాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో లక్ష్మారెడ్డి, ఏఎంసి ఇంచార్జీ రాజా, ఏఎంసి సూపర్‌వైజర్ యాకయ్య, ఏపిఎం నారాయణ, సిసి మౌనిక, సిఓ శ్రీకాంత్, మార్కెట్ కమిటి సభ్యులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

### వర్ధన్నపేటలో



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని నందనం ఎఫ్ ఎస్ సిఎస్ ఆధ్వర్యంలో సీఈఓ సంపత్ సోమవారం రైతులతో కలిసి ఐనవోలు, నందనం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. అనంతల వారు మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని తాలు తేమ, మట్టి లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని తెలిపారు. గ్రేడ్ వన్ ధాన్యానికి 2203 రూపాయలు, సాధారణ ధాన్యానికి 2183 రూపాయల ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు నాయకులు ఉన్నారు.

### సిద్దిపేటలో



**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్ః** ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి గ్రామంలో సోమవారం ఎంపిడిఓ మార్టిన్ లూథర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు ఆయన రైతులకు పలు సూచనలు,సలహాలు చేశారు. మధ్యవర్తులకు,దళారులకు దాన్యాన్ని అమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. ఐకెపి నిబంధనల ప్రకారం తేమ ఉండేలా చూసుకోవాలని రైతులు నేరుగా వడ్లను ఐకెపి కొనుగోలు కేంద్రానికి తరలించేలా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ శ్రీనివాస్‌రావు,ఎపిఎం చంద్రం,మాజీ సర్పంచ్ కొమ్ము రాజయ్య,రైతులు తదితరులు పాల్గోన్నారు.

### రాయపర్తిలో



**ప్రజాపక్షం/రాయపర్తి:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ జి కిషన్ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని పెరికెడ్ గ్రామంలో ఐకేపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం కిరణ్ కుమార్ తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర ను పొందాలని అన్నారు. పంచాయితి కార్యదర్శి వెంకటేష్, సీసీ దేవేంద్ర, సీఏ లు రమాదేవి, మంగమ్మ, దివ్య, నిర్వాహకులు సుజాత, రాణి, సుజాత రైతులు తదితరులు పాల్గొన్నారు.

### భీమదేవరపలిలో



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు, వంగర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. సోమవారం ములుకనూరు గ్రామీణ పరపతి సంఘంలోని రైస్‌మిల్లు ఆవరణంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. మండలంలోని వంగర గ్రామంలో ఐకెపి ధాన్యం కోనుగోలు కేంద్రం ఎపిఎం దేవానంద్ ప్రారంభించినట్లు తెలిపారు. గ్రేడ్ ఎ రకం ధాన్యానికి రూ. 2203, కనీస మద్ధతు ధర 2183 నిర్ణయించినట్లు అధికారులు వెల్లడించారు. పంట కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో పరపతి సంఘం జనరల్ మేనేజర్ రాంరెడ్డి, మండల వ్యసాయాధికారి ఎండి అఫ్జల్ పాషా, సహాయ వ్యసాయాధికారులు ప్రశాంత్, కమలాసన్ తదితరులు పాల్గొన్నారు.